# తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము

## Telugu Literary And Cultural Association

# "సర్వజిత్" ఉగాది

*Kameswari Bhammidipati*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

స్వాగతం స్వాగతం

ఉగాదికిదే స్వాగతం

పచ్చని తోరణాలు

పసుపు గడపలు

పడుచు పిల్లలు దిద్దిన

ముచ్చటైన రంగవల్లుల

ముంగిళ్ళ స్వాగతం

అభ్యంగన స్నానాలు

అతివల అలంకార ఆర్భాటాలు

వేపపూత మామిడి చివురు

కోకిల గానమాధురిలకు

స్వాగతం స్వాగతం

కొత్తచింతపండు, బెల్లం

వేప, మామిడిల

పులుపు, తీపి, చేదుల

ఉగాది పచ్చడితో

వనితలందరి స్వాగతం "స్వాగతం"

నవధాన్యరాసుల







సరికొత్త బియ్యపుపాయసాలు
షడ్రసోపేతరుచులు
పంచాంగశ్రవణాల "స్వాగతం"

పడచువారి ఉత్సాహాలు
పసిపిల్లల కేరింతలు
పురుషపుంగవుల
వినోద విలాసాల "స్వాగతం"
గతకాలపు గగుర్పాటు బాటలువీడి
"సర్వజిత్" సంవత్సరాన
శాస్త్రపరిజ్ఞాన సర్వయుక్తుల
సర్వతోముఖాభివృద్ధి
సౌభాతృ సుహృద్మైత్రీభావాల
సామరస్యత సాధించి
శాంతి సౌభాగ్యాలతో ఈతలమంత
భూతలస్వర్గమై విలసిల్ల
శుభాకాంక్షల స్వాగతం
"సర్వజిత్" వత్సర
ఉగాదికి సుస్వాగతం



Post your comments on this article